22

# అపొస్తలుల చరిత్ర

## లేక, సంఘ స్థాపన మరియు దాని విస్తరణ, క్రీ.శ. 30-100[1]

### పరిచయం

**1. అపొస్తలుల చరిత్రకు మూలాధారాలు.** – ఇవి, –

ఎ. **అపొస్తలుల కార్య గ్రంథం.** – రచయిత మూడవ సువార్త రచనకు లేఖకుడు (అపొ. 1:1; లూకా 1:1–4లను పోల్చి చూడు). అతడు పౌలుతో ప్రయాణంలోని జతగాడు అపొ. 16:10; 20:6 మరియు, "మేము" అనే లేఖన భాగాలను చూడు. పౌలు యొక్క పత్రికలలోనుండి లూకా పౌలుతో జతపనివాడని (కొలస్సీ. 4:14; 2 తిమోతి 4:11; ఫిలే. 23,24) మనకు తెలియవస్తుంది. యూనిఫార్మ్ ట్రెడిషన్ (సమాన పారంపర్యం) ఈ పుస్తకాన్ని లూకాకే ఆరోపించింది. అపొస్తలుల కార్యాలు అనే పేరు అసలు పుస్తకంలో ఏ భాగంలో లేకపోయినందున అది తప్పుదారి పట్టిస్తుంది. అది కేవలం కొందరి అపొస్తలుల కొన్ని కార్యాలను మాత్రమే తెలుపుతుంది.

బి. **పత్రికలలో చారిత్రక సూచిక విషయాలు.** – పత్రికలు సంఖ్యకు ఇరవై ఒకటి, వాటిలో పదమూడు పౌలు కలంనుండి వెలువడ్డాయి.

సి. **ప్రకటన గ్రంథం.** – యితర అపొస్తలులు మరణించిన చాలా కాలానికి అపొస్తలుడైన యోహాను జీవితంలోని దృశ్యాలను యిది యిస్తుంది.

**2. సువార్త చరిత్రకు సంబంధం.** – (1) సువార్త రచనలన్నిటిలో – యోహానును, ప్రభువువారును, పన్నిద్దరును, డెబ్భైమందియు–రాజ్యము సమీపమైయుందని ప్రకటించారు. కార్య గ్రంథంలో క్రీస్తు ప్రభువు ఏలుతున్నట్టు మనం చూస్తాం. మరియు స్త్రీలు పురుషులును సంఘమనే ఆయన రాజ్యంలోనికి ప్రవేశిస్తున్నారు.

(2) సువార్త రచనలన్నిటిలో సందేశంను, పని చేసే పొలమును పరిమితి చేయబడ్డాయి. అపొస్తలులు ప్రభువు మరణాన్ని, పునరుత్థానాన్ని ప్రకటించే అధికారం పొందలేదు. లేక యేసే మెస్సీయా అని గాని, ఆయన నామమందు పాపక్షమాపణ ప్రకటించే అవకాశం లేదు. పైగా వారు పాలస్తీనాను దాటి వెళ్లకూడదు. కార్యగ్రంథంలో వారు అన్ని దేశాల్లో వారిని మనం చూస్తాం, వారు క్రీస్తు ప్రభువు విమోచనా కార్యాన్ని సంపూర్ణంగా ప్రకటించుతూ, ఆయన నామములో పాపక్షమాపణ సూచిస్తున్నారు.

(3) సువార్త రచనలలో ఆయన ఆరోహణం, మహిమపరచబడిన దానికి ఫలితంగా

పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడతాడనే వాగ్దానాలున్నాయి. కార్య గ్రంథములోనైతే, వెలిగించినట్టియు పరిశుద్ధపరచునట్టియు శక్తిగాను, ఆత్మ ఖడ్గముచే వేలాదిమందిని కూల్చువాడుగాను ఆత్మ వచ్చినట్లు మనం చూస్తాం. కార్యగ్రంథం "పరిశుద్ధాత్మ సువార్త" యని సరియైన విధంగా పిలువబడవచ్చు.

**3. అపొస్తలుల సువార్త కాలములు.** – ప్రస్తుతానికి కార్యగ్రంథానికి మనము పరిమితమై, ఈ క్రింది కాలములుగా మనము చరిత్రను విభజించుదాం:

(1) యెరూషలేములో సంఘ స్థాపన మరియు అభివృద్ధి (క్రీ.శ.30–35).[2]

(2) యూదయ, సమరయ యందంతటా సంఘ విస్తరణ, అన్యజనులలోనికి అది తిప్పబడడం (క్రీ.శ. 35–45).

(3) అన్యజనుల మధ్య పౌలు యొక్క సువార్త ప్రయాణాలు (క్రీ.శ. 45–58).

(4) పౌలు నాలుగు సంవత్సరాలు చెరసాలలో ఉంచబడడం (క్రీ.శ. 58–63).

సూచనలు

[1]సంఘ స్థాపనకు మరొక డేట్ క్రీ.శ. 33. [2]Ibid.